

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 24-04-2025 | సంపుటి - 22 | సంచిక - 359 | రూ : 4 | పేజీలు: 8


## అమరావతిలో రూ.లక్ష కోట్ల పనులు

- శంకుస్థాపన చేయనున్నప్రధాని మోదీ
- వేదిక మీద 30 మంది రాజధాని రైతులు, మహిళలకు అవకాశం
- సభకు ఐదు లక్షల మంది ప్రజలు
- హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు ప్రధాని రోడ్ షో
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

2లో





## హైదరాబాద్ చేరుకున్న సీఎం

హైదరాబాద్: ఏడు రోజుల జపాన్ పర్యటన ముగిం చుకుని బుధవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని బృందానికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.

## అత్యంత.. హేయమైన చర్య

- ఉగ్రదాడిపై ప్రపంచ దేశాల స్పందన
- ప్రధాని మోదీతో ఫోనులో మాట్లాడిన ట్రంప్

వాషింగ్టన్, లండన్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో నిస్సహాయులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి ఈ ఘటనను అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నాయి. ప్రధాని మోదీతో ఫోనులో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్...దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడంలో భారత్‌కు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. అమెరికా చట్టసభ

తరువాయి 2లో



## రెండు రోజులు వడగాల్పులు

- సాధారణం కన్నా 2-3 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలకు అవకాశం

2లో



## దేశమంతా సమైక్యంగా నిలబడాలి



2లో

- కేంద్రం చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంఘీభావం
- దేశ సుస్థిరత, సమగ్రతను దెబ్బతీసే శక్తులను దీటుగా ఎదుర్కోవాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఉగ్ర దాడి మృతులకు నివాళి

## పాక్ ఆర్మీ చీఫ్ ఉసిగొల్పారా?

- ఆయన విద్వేష వ్యాఖ్యలు ఆజ్యం పోశాయా..
- అనుమానాలను రేకెత్తిస్తున్న ఉగ్ర దాడి
- విదేశీ అగ్ర నేతలు పర్యటిస్తున్నప్పుడే అరాచకం

2లో





## ఉగ్రదాడికి దీటైన జవాబు ఉంటుంది

- ప్రపంచ దృష్టిని ఆకర్షించడమే టెర్రరిస్టుల లక్ష్యం
- ఆర్టికల్ 370 ఎత్తేశాక కశ్మీర్‌లో పరిస్థితి మారుతోంది
- అక్కడ ప్రశాంతతకు భంగం కలిగించేందుకు కుట్రలు
- జమ్మూకశ్మీర్ మాజీ డీజీపీ రాజేంద్రకుమార్

2లో



# ఇది సీమాంతర కుట్రే

- జమ్మూకశ్మీర్ అభివృద్ధిని సహించలేకే ఉగ్రదాడి
- హంతకుల భరతం పడతాం... సూత్రధారులను దోషులుగా నిలబెడతాం
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ స్పష్టీకరణ
- సింధూ జలాల ఒప్పందం అమలు తక్షణమే నిలిపివేత
- అటారీ వద్ద చెక్‌పోస్టు మూసివేత
- పాక్ జాతీయులు భారత్‌ను వీడి వెళ్లాలని ఆదేశం
- పహల్గాంలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది పేర్లతో జాబితా విడుదల
- మృతుల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ వాసులు
- జమ్మూకశ్మీర్ నుంచి వెళ్లిపోతున్న పర్యాటకులు
- ముష్కరులను కఠినంగా శిక్షిస్తామన్న అమిత్ షా

2లో

# ఇది సీమాంతర కుట్రే

దిల్లీ: జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ ఆ దేశం పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సరిహద్దుల్లో భద్రతా బలగాలను అప్రమత్తం చేసింది. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ పలు దేశాలు భారత్‌కు సంఘీభావం ప్రకటించాయి. ఉగ్రవాద నిర్మూలన కృషిలో అండగా నిలుస్తామని తెలిపాయి. మంగళవారం నాటి ఘటనలో మృతి చెందిన 26 మంది పేర్లను వెల్లడిస్తూ అధికారులు జాబితా విడుదల చేశారు. ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్ నుంచి పర్యాటకులు స్వస్థలాలకు తిరిగి వెళ్తున్నారు. కశ్మీర్‌కు వచ్చేందుకు హోటళ్లు, రైళ్లు, విమాన టికెట్లను రిజర్వు చేసుకున్న వాళ్లు వాటిని రద్దు చేస్తున్నారు. పహల్గాంలోని ఘటనా స్థలాన్ని పరిశీలించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా...బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనగర్‌కు తరలించిన మృతదేహాలకు నివాళులర్పించారు.



### రెండు గంటలకు పైగా భేటీ

ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) బుధవారం సాయంత్రం దిల్లీలోని లోక్‌నాయక్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసంలో సమావేశమైంది. రెండున్నర గంటలకు పైగా కొనసాగిన భేటీలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్‌తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, సీనియర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీసీఎస్ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఉగ్రదాడి ఘటన తెలిసిన వెంటనే తన అమెరికా పర్యటనను అర్థంతరంగా ముగించుకుని ఆమె దిల్లీకి బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఉండడంతో భేటీకి హాజరుకాలేకపోయారు. హోంమంత్రి అమిత్ షా పహల్గాం ఘటనను ప్రధాని మోదీకి వివరించారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అంతకుముందు...సౌదీ అరేబియా పర్యటనను కుదించుకొని దిల్లీ చేరుకున్న ప్రధాని మోదీ విమానాశ్రయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆ భేటీలో పాల్గొన్నారు.

### అమిత్ షా పరామర్శ

బుధవారం ఉదయం శ్రీనగర్‌లోని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తీసుకువచ్చిన 26 మంది మృతదేహాలపై హోంమంత్రి అమిత్ షా పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. హంతకులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో బైసరన్‌కు చేరుకున్న అమిత్ షా... ఉగ్రదాడి జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బుధవారం సాయంత్రం అనంతనాగ్‌కు వెళ్లి అక్కడ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఉన్నారు.

### రూ.10లక్షల పరిహారం

ఉగ్రదాడిలో ఆప్తులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున, స్వల్పంగా గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున నగదు సహాయం చేయనున్నట్లు వెల్లడించింది.

### పాక్ గగనతలంలోకి వెళ్లకుండా...

సౌదీ అరేబియా పర్యటనను కుదించుకుని ప్రధాని మోదీ దిల్లీ వస్తోన్న సమయంలో ఆయన ప్రయాణిస్తోన్న విమానం పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మరో మార్గంలో ప్రయాణించింది. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్‌లో ఉన్న దృశ్యాల ద్వారా ఈ విషయం తెలిసింది. సౌదీ అరేబియాకు వెళ్లే సమయంలో ప్రధాని మోదీ ప్రయాణించిన ఎయిర్‌ఫోర్స్ బోయింగ్ 777300 విమానం పాకిస్థాన్ గగనతలం మీదుగానే రియాద్ చేరుకుంది. అయితే, దాడి నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి ముప్పు ఉండొచ్చన్న నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తిరుగు ప్రయాణానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగించారు. ప్రధాని విమానం అరేబియా సముద్రం మీదుగా గుజరాత్ గగనతలంలోకి ప్రవేశించి అక్కడి నుంచి దిల్లీకి చేరుకుంది.

### ఆచూకీ చెబితే రూ.20 లక్షలు

ముష్కరుల ఆచూకీ తెలిపిన వారికి రూ.20 లక్షల బహుమతి ఇస్తామని జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ పోలీసులు ప్రకటించారు. 'ఈ పిరికిపంద చర్యలో పాల్గొన్న ఉగ్రవాదుల్ని బంధించడానికి, లేదా మట్టుబెట్టడానికి ఉపయోగపడే సమాచారం ఇచ్చేవారికి ఈ రివార్డు అందుతుందని 'ఎక్స్'లో తెలిపారు.

## అత్యంత హేయమైన చర్య

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు, ప్రవాస భారతీయులు కూడా దాడులను ఖండించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఉగ్రదాడిని మంగళవారం ఖండించగా, బుధవారం యూరోపియన్ యూనియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ దాడుల్ని 'నీచమైన' చర్యగా అభివర్ణించారు.

### * భారత ప్రజల పక్షానే అమెరికా ప్రధానికి వాన్స్ ఫోన్

దిల్లీ: భారత్‌లో పర్యటిస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బుధవారం ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పహల్గాం ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజల పక్షాన అమెరికా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఉగ్ర దాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాడేందుకు అవసరమైన అన్ని సాయాలను అందిస్తామని వాన్స్ హామీ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్‌లు మద్దతుగా నిలిచినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రదాడికి దీటైన జవాబు ఉంటుంది

హైదరాబాద్ : ''సుదీర్ఘకాలంగా రగులుతున్న కశ్మీర్‌ను చక్కదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు పహల్గాం ఉగ్రదాడి తాత్కాలిక ఎదురుదెబ్బ మాత్రమే. మన దేశం దీనికి దీటుగానే సమాధానం చెబుతుంది. జమ్మూకశ్మీర్ కూడా ఈ గాయం నుంచి త్వరగానే కోలుకుంటుంది'' అని ఆ రాష్ట్ర మాజీ డీజీపీ రాజేంద్రకుమార్ తెలిపారు. 1984 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన మూడు దశాబ్దాలకుపైగా కశ్మీర్‌లో వివిధ హోదాల్లో పనిచేసి 2017లో డీజీపీగా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్ సీఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ పరిస్థితులు అనూహ్యంగా మారుతున్నాయి. ప్రశాంతత, పర్యాటకం పెరిగాయి. వ్యాపారం వృద్ధి చెంది అభివృద్ధి కనిపిస్తోంది. దాంతో ప్రజల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వస్తోంది. ఉగ్రవాదులకు ప్రశాంతత అంటే గిట్టదు. దీన్ని భగ్నం చేసేందుకే పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్నారు. అలాగే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మనదేశంలో, మన ప్రధాని మోదీ మిత్ర దేశమైన సౌదీ అరేబియాలో పర్యటిస్తున్నప్పుడే ఈ దాడికి పాల్పడ్డారు. తద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించవచ్చనేది వారి వ్యూహం. అయితే, కశ్మీర్ గతంలో ఇలాంటి గాయాలనెన్నో చూసింది. క్రమంగా కోలుకుంది. ఇప్పుడూ అలానే జరుగుతుంది. భారతదేశం గతంలోలా లేదన్నది నిర్వివాదాంశం. ఆ విషయం సర్జికల్ దాడులు, బాలాకోట్ ఉదంతంతోపాటు గాల్వాన్, డోక్లాంలలో రుజువైంది.

## రెండు రోజులు వడగాల్పులు

హైదరాబాద్: రాష్ట్రంలో భానుడి సెగలు పెరుగుతున్నాయి. రానున్న మూడు రోజుల పాటు సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రానున్న రెండు రోజుల పాటు పగలు వడగాల్పులు, రాత్రివేళల్లో వేడి వాతావరణం నమోదవుతుందని వెల్లడించింది. ''నిజామాబాద్ జిల్లాలో బుధవారం అత్యధికంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కన్నా 3.6 డిగ్రీలు ఎక్కువ. ఆదిలాబాద్ జిల్లాలో 44.3, మెదక్‌లో 43.4, రామగుండంలో 42.8, ఖమ్మం జిల్లాలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి'' అని తెలిపింది.

### వడదెబ్బతో ఏడుగురి మృతి

న్యూస్‌టుడే బృందం: రోజురోజుకు పెరుగుతున్న ఎండలు రాష్ట్ర ప్రజలను తారెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం వడదెబ్బకు ఏడుగురు మృతి చెందారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం ఆష్టా గ్రామానికి చెందిన గంగారాం (55), కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన కల్లెం రమేశ్ (54), ఖమ్మం జిల్లా మధిర పట్టణం రామనాథం వీధికి చెందిన శేషాచారి (80), పెద్దపల్లి జిల్లా గోదావరిఖని యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పుల్లూరి రమేష్‌కుమార్ (37), వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన రవళి (35), హైదరాబాద్ చందానగర్ ఠాణా పరిధిలోని లింగంపల్లి రైల్వేస్టేషన్ ఆరో ప్లాట్‌ఫాం ప్రాంతంలో ఓ యాచకుడు (70), కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం మార్లవాయి గ్రామానికి చెందిన కనక కాశీరాం (42) మరణించారు.

## పాక్ ఆర్మీ చీఫ్ ఉసిగొల్పారా?

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటి పహల్గాం ఉగ్ర దాడికి.. 2000 సంవత్సరంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి పోలికలు కనిపిస్తున్నాయి. దేశంలో విదేశీ అగ్ర నేతల పర్యటనలు సాగుతున్న వేళే ఇవి చోటుచేసుకున్నాయి. దీనికి తోడు పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం తర్వాతే దాడి జరగడం గమనార్హం. అసీం మునీర్‌కు.. భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి. దీనికి తోడు జమ్మూ కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి విదేశీ అతిథుల పర్యటనను ఉగ్రవాదులు వాడుకుంటున్నారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో పహల్గాం దాడి చోటుచేసుకోవడం గమనార్హం.

## దేశమంతా సమైక్యంగా నిలబడాలి..



విశాఖపట్నం: 'దేశానికి ఎంతో కీలకమైన కశ్మీర్‌లో ఇటీవల ఎన్నికలు నిర్వహించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించి గత మూడేళ్లుగా ప్రశాంత వాతావరణంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అలాంటి సమయంలో ఉగ్రదాడి జరగడం చాలా బాధాకరం. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని తీవ్రంగా ఖండించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్ర దాడిలో మృతి చెందిన విశాఖ వాసి చంద్రమౌళి మృతదేహాన్ని బుధవారం రాత్రి అధికారులు విశాఖ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. చంద్రబాబు అక్కడికి చేరుకొని నివాళులర్పించారు. ఉగ్రమూకల దాడిలో మృతి చెందిన చంద్రమౌళి, కావలికి చెందిన మధుసూదనరావు చిత్రపటాలతో నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. భారత్‌ను ఏమీ చేయలేరు: 'ఉగ్రమూకల దాడి షాక్‌కు గురి చేసింది. విహారానికి వెళ్లిన పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం తీవ్ర విషాదకరం. చంద్రమౌళితో పాటు వెళ్లిన ప్రత్యక్షసాక్షి శశిధర్ చెప్పినదాన్ని బట్టి చూస్తే ఉగ్రవాదులు అనాగరికంగా, మానవత్వం లేకుండా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ఆడవాళ్లను వదిలిపెట్టి మగవారినే కాల్చడం చూస్తే ప్రణాళిక ప్రకారం చేసినట్లు అర్థమవుతుంది' అన్నారు. 'దేశంలో సుస్థిర ప్రభుత్వం, సమర్థ నాయకత్వం ఉంది. ఇలాంటి టెర్రరిస్టులు భారత్‌ను ఏమీ చేయలేరు. ఈ తరహా ఘటనలతో అలజడి రేపాలని చూడటం వాళ్ల అవివేకం. క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు దేశమంతా సమైక్యంగా నిలబడాలి. అందరం మోదీ నాయకత్వంలో కేంద్రం చేసే ప్రతి కార్యక్రమానికీ సంఘీభావం తెలియజేయాలి. దేశ సమగ్రత, సుస్థిరతను దెబ్బతీసేందుకు ఎలాంటి వ్యక్తులు, శక్తులు ప్రయత్నించినా దాన్ని దీటుగా ఎదుర్కొంటామని సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. కుట్రకోణమే..: 'అమెరికా ఉపాధ్యక్షుడు భారత్‌లో, మోదీ విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఈ దాడి జరగడాన్ని కుట్రకోణంగానే భావించాలి. ఎన్డీయే కాదు వివిధ రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలందరూ ఆలోచించి.. కేంద్రానికి సహకరించాలి. మొదట దేశం.. తర్వాతే ఏ వ్యక్తి అయినా, ఏ ప్రాంతమైనా. దేశానికే సవాలు విసిరేలా ఉగ్రమూకలు ఇలాంటి చర్యలకు పాల్పడినప్పుడు ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకొచ్చి ప్రతిఘటించాలి. ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్ నిలిచింది. 2028 నుంచి మరింత వేగంగా అభివృద్ధి చెందనుంది. అందుకే కొన్ని శక్తులు దేశంలో అలజడి సృష్టించాలని కుట్రపన్నాయి' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ప్రజల జీవితాలతో ఆడుకుని దేశాన్ని బెదిరించాలని, సమగ్రతను దెబ్బతీయాలనుకునే వాళ్లకు గట్టిగా సమాధానం చెబుతాం. అదే సమయంలో ప్రజలే పోలీసింగ్ చేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు పరిష్కారమవుతాయి. ఏపీలో సముద్ర తీరం ఎక్కువగా ఉంది. భద్రతపై దృష్టి పెట్టాం. అనుమానం వచ్చినప్పుడు ప్రజలు బాధ్యతగా ఇంటెలిజెన్స్, పోలీసు వర్గాలకు తెలియజేయాలి' అని చంద్రబాబు కోరారు.

## అమరావతిలో రూ.లక్ష కోట్ల పనులు

అమరావతి : అమరావతి రాజధాని, సీఆర్డీయే పరిధిలో సుమారు రూ.లక్ష కోట్లతో చేపట్టే పనులకు మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. సభాప్రాంగణంలో మూడు వేదికలు ఏర్పాటు చేస్తామని.. ఒక వేదిక మీద 30 మంది రాజధాని రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మందికి పైగా ప్రజలు తరలివస్తారని, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు వివరించారు. ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు 1.1 కి.మీ. మేర ప్రధాని రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు. సభాప్రాంగణానికి చేరుకొనే కొన్ని రహదారులు, పార్కింగ్ ప్రాంతాలను గుంటూరు పోలీస్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీశ్‌కుమార్, సీఆర్డీయే, పోలీసు అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. వాహనాల రద్దీ నియంత్రణ, రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసులు ఇచ్చిన సూచనలను సీఆర్డీయే అధికారులకు తెలియజేసి గురువారం సాయంత్రానికల్లా పనులు పూర్తి చేయాలని..శుక్రవారం ఉదయం మళ్లీ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షిస్తానని తెలిపారు. అనంతరం సీఆర్డీయే ప్రాజెక్టు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజధానిని అడవిలా మార్చారు...: వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని, రైతులు ఇచ్చిన భూములను అడవిలా మార్చిందని నారాయణ మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాజధానిలో పర్యటించిన చంద్రబాబు తక్షణం పనులను ప్రారంభించాల్సిందిగా ఆదేశించారు. రూ.41 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయి, పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పనులను ప్రధాని మోదీ చేతుల మీదుగానే తిరిగి ప్రారంభించాలని చంద్రబాబు నిర్ణయించారు' అని నారాయణ తెలిపారు. విజయవాడ పశ్చిమ బైపాస్‌నూ అందుబాటులోకి తెస్తున్నాం: 'అమరావతి నగరాన్ని జాతీయరహదారికి అనుసంధానం చేసే ఈ13, ఈ15, ఈ11, సీడ్ యాక్సిస్ రహదారి పనులు పూర్తిస్థాయిలో కానందున ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇతర రహదారులను పరిశీలించాం. సభాప్రాంగణానికి చేరుకునేందుకు మంగళగిరి నుంచి రెండు, తాడేపల్లి నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజ్ నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రపురం నుంచి ఒకటి చొప్పున రహదారులున్నాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ నుంచి కూడా రావడానికి ఏర్పాట్లు చేశాం. 11 చోట్ల వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు' అని మంత్రి వెల్లడించారు. మే రెండో తేదీ 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సభాప్రాంగణం వద్దకు వస్తారని, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుందని తెలిపారు.

## సి ఐ ఐ తెలంగాణ శాఖ చైర్మన్ ను అభినందించిన ట్రాపసా

( ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్) : కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సి ఐ ఐ ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలు గా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీరలకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప



వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ సి ఫలితాలలో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్

* 987 మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన కౌశిక్ గౌడ్
* మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు



కౌశిక్ గౌడ్
{ర్యాంక్ 987}

(ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్) : ఇంటర్మీడియట్ ఎం ఇ సి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఈ ఏడాది కూడా సత్తా చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాలలో తమ ఆధిక్యతను ప్రదర్శించారు. కామర్స్ విభాగంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అత్యధిక మార్కులను సాధిస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాలలో 987 మార్కులతో గడ్డమీది కౌశిక్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సర ఫలితాలలో కే గాయత్రి వర్ధిని, గౌరీష్, ఎమ్మెస్ ఎన్ ఎస్ వి సహిష్ణు లు 500 మార్కులకు గాను 495 సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ జోన్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ ఎం వలి, కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఘనత మాస్టర్ మైండ్స్ కి దక్కుతుందన్నారు. ఎంఎస్సీ గ్రూపులో తమ కళాశాలకు సాటి లేదని మరోమారు నిరూపితమైందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యాబోధన వల్లే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



B. GOURISH
HT NO. 2561126112 JR INTER 495



K. GAYATHRI VARDHINI
HT NO. 2558145766 JR INTER 495



MSNSV SAHISHNU
HT NO. 2561123580 JR INTER 495

## వడదెబ్బ తగలకుండ జాగ్రత్త వహించాలి

* వడదెబ్బపై అవగాహన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ
* డాక్టర్ కాటం రాజు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ తగలకుండ ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు కాటం రాజు గౌడ్ సూచించారు. వడదెబ్బపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్లను చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటం రాజుగౌడ్ మాట్లాడుతూ ప్రజలకు వడదెబ్బ ప్రమాదాలు, లక్షణాలు, నిరోధక చర్యల గురించి వివరించారు. రోజుకు కనీసం 3లీటర్ల నీరు తాగాలని, కొబ్బరినీరు, బుట్టల బియ్యం నీరు సేవించాలని సూచించారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో బయటకు వెళ్లకూడదన్నారు. అత్యవసరమైతే టోపీ, కళ్లద్దాలు ధరించి నీడలో నడవడం మంచిదన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగకుండా ఉండేందుకు కాటన్ దుస్తులు ధరించాలని, తెలుపు లేదా లైట్ కలర్స్ ఉత్తమమని, చల్లదనం కలిగిస్తాయన్నారు. ఎక్కువ మసాలా వంటకాలు, చిప్స్, ఫ్రైడ్ రైస్ తినడం వల్ల జీర్ణక్రియ మందగించడంతో పాటు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయన్నారు. పెరుగు అన్నం, సూప్ వంటి వాటిని తీసుకోవాలన్నారు. రోజు రెండు సార్లు స్నానం చేయడం వల్ల శరీర వేడి తగ్గుతుందని, శరీరంలోని మురికి, చమురు పోయి చల్లదనం లభిస్తుందన్నారు. వాసనతో పాటు ఒత్తిడిని కూడా తగ్గిస్తూ, తాజాదనాన్ని కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని, వాళ్ళను బయట పంపేటప్పుడు టోపీ, నీరు, చల్లదనపు పదార్థాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఖలీల్, ఫార్మసిస్ట్ ఉమా రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయం



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి, ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి , సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు , కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును , అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ , గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాశ్మీర్ పై దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి

* బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన
* పాకిస్తాన్ జెండా దహనం
* దూడల బిక్షం గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: శాంతి యుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను పాకిస్తాన్ ముసుగులో ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ అన్నారు. కాశ్మీర్ లోని పహల్గామలో ప్రత్యేకంగా హిందు పర్యాటకులపై జరిగిన దాడిని ఖండిస్తూ బిజెపి మున్సిపల్, మండల శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. బస్టాండ్ నుంచి సర్వీస్ రోడ్డు వెంట జాతీయ జెండాను చేతబూని, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ జెండాను దహనం చేశారు. భారత్ మాతాకు జై అంటూ, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన ఏ ఒక్కరిని ఏ ఒక్క దేశాన్ని వదిలిపెట్టొద్దని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, బాతరాజు సత్యం, వెంకటేశం గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, ఆలే చిరంజీవి, ఉబ్బు బుచ్చయ్య, తడక సురేఖ, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, ఊడుగు విజయలక్ష్మి, శాగ చంద్రశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్, పకీర్ శ్రీనివాస్ రెడ్డి, కాసుల వెంకటేశం, చీకూరి వెంకటేశం, ఉష్కాగుల నాగరాజు, సప్పిడి లింగారెడ్డి, పర్నె శ్రీనివాస్ రెడ్డి, అమృతం దశరథ , పోలోజు భాస్కర్ చారి, బుడ్డ సురేష్, కడవేరు పాండు, ఈడ్డుల ఐలయ్య, ఓరగంటి భాను, వంగాల రమాకాంత్, కానుగు శేఖర్, కానుగు కొండల్, ఇటుకల దామోదర్ రెడ్డి, గోపనబోయిని లింగస్వామి, బొల్లమోని శ్రీశైలం, చీకూరి సాయిరాం, గట్టు మొగులయ్య, చెరుకు సాయి, చిలువేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున
## చెట్టు కింద కూర్చుని ఎమ్మెల్యే వినూత్న నిరసన



మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి: గ్రేటర్ హైదరాబాదులోని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకుంటూ , సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ ఇందులో ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు సబ్సిడీ , నెరవేరకపోవడం , వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం , అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం , ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఎప్పుడు అందుతాయని . ప్రజలు అడుగుతున్నారని ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని, మరి ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యేని కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారు కానీ మల్కాజిగిరి నియోజకవర్గం లో ఇంతవరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే జిహెచ్ఎంసి కమిషనర్ కి అక్కడి నుండి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్) జోనల్ కమిషనర్ నుండి డిప్యూటీ కమిషనర్ కి తెలియజేయాలని ఈ విధంగా తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే కి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జి ఏ డి, అధికారులకు తెలియజేసిన స్పందన లేదన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్ , మురుగేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి ,జెఎసి వెంకన్న ,జీకే హనుమంతరావు, అమినుద్దీన్ , రాము యాదవ్, నర్సింగ్ ;చిన్న యాదవ్, శివకుమార్ ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పహారా మధ్య జిన్నారం



* గ్రామంలో 163 సెక్షన్
* విహెచ్ పి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు
* అప్రజాస్వామికం అన్న నాయకులు

జిన్నారం, ప్రజాస్ఫూర్తి 23: జిన్నారం గ్రామాన్ని దిగ్బంధనం చేశారు పోలీసులు. పోలీసుల పహారా మధ్య జిన్నారం గ్రామం ఉంది. గ్రామానికి ఇతరులకు నో ఎంట్రీ అంటున్నారు పోలీసులు. గ్రామంలో మంగళవారం జరిగిన ఉద్రిక్త పరిస్థితుల దృశ్యా జిన్నారం గ్రామంలో 163 సెక్షన్ అమల్లోకి తీసుకు వచ్చారు పోలీసులు. దీనితో గ్రామంలో గుంపులుగా ఉండటం ,ఐదు మంది కంటే ఎక్కువగా ఉంటే పోలీసులు పంపిస్తున్నారు. దీనితో గ్రామంలో ఏం జరుగుతుందోనని గ్రామస్తులు బిక్కుబిక్కు మంటున్నారు. పోలీసుల ఆదేశాలతో బుధవారం జరగాల్సిన సంతను సైతం నిలిపివేశారు. ఇలా గ్రామం మొత్తం పోలీసుల అధీనంలోకి వెళ్ళిపోయింది.

### విహెచ్ పి నాయకుల అరెస్ట్...

జిన్నారం గ్రామంలో జరిగిన పరిస్థితిని హిందువులు,గ్రామస్తుల నుండి తెలుసుకోవడానికి వీహెచ్ పీ ఆల్ఇండియా మఠ మందిర్ ప్రముఖ్ రామరాజు, ఆలిండియా అధికార ప్రతినిధి శశిధర్, తెలంగాణ రాష్ట్రధర్మ ప్రచార ప్రముఖ సుభాష్ చంద్ర జిన్నారం శివారుకు చేరుకున్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ వారిని అడ్డుకున్నారు. గ్రామంలోకి ఎంట్రీ లేదని చెప్పాడు. కేవలం గ్రామంలో ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తామని పోలీసుల వాహనంలో తీసుకువెళ్లాలని కోరినా పోలీసులు అంగీకరించలేదు. దీనితో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అందరిని అరెస్ట్ చేసి పఠాన్ చేరు కి తరలించారు.



## నవ దంపతులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు, రాజపేట మండలం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం నాగరాణి దంపతుల కుమారుడు సాయికిరణ్, యాదగిరిగుట్ట కు చెందిన కోకల నరసింహ అరుణ దంపతుల కూతురు కళ్యాణి ల వివాహం బుధవారం జరగగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నాయకులు బల్లయాదేశ్, కైలాసపురం ఆలయ వ్యవస్థాపక, అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, రఘునాథపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, బిజ్జాల విశ్వనాథం, వెంకట్ లింగం, బెజగం లింగమూర్తి, కందుకూరు నాగరాజు, బిజ్జాల రమేష్, ఉప్పల రమేష్, నగేష్ తదితరులున్నారు.

## పాకిస్తానీ ఉగ్రవాదుల తూటాలకు బలైన భారతమాత బిడ్డలకు నివాళ్ళులు




యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో పాకిస్తానీ ఉగ్రవాదుల తూటాలకు బలైన భారతమాత ముద్దుబిడ్డలకు నివాళులు అర్పించాము. వారి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నాము. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని బోనగిరి నగరంలోని వినాయక చౌరస్తా నుండి జైపూర్ చౌరస్తా మీదుగా స్వామి వివేకానంద విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. టెర్రరిజం, టెర్రరిజానికి అండగా ఉన్న దేశం తప్పకుండా మూల్యం చెల్లిస్తుందన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేయబడిన తర్వాత ఇప్పుడిప్పుడే జమ్మూ కాశ్మీర్ ఊపిరి పీల్చుకొని స్వేచ్ఛ స్వాతంత్రాలు పొంది అభివృద్ధి జరుగుతుందన్నారు. కళ్ళుకుట్టి పాకిస్తాన్లో శాంతిభద్రతలు కాపాడుకోలేని ఆ ప్రభుత్వాలు భారతదేశంను అస్థిరపరచడానికి నీచమైన కుట్రలో భాగం ఈ దాడి. మీరు హిందువులా ముస్లింలా అని అడిగి ఏరుకోరి మన బిడ్డల్ని చంపారు. మన వారి రక్తాన్ని కళ్ళజోసిన వారి అంతమే మన కర్తవ్యం అని ప్రతిన బూనుదాం. ప్రపంచ దేశాలు అన్ని భారత్ కు మద్దతు ప్రకటించాయి.టెర్రరిజం ఎక్కడున్నా అంతం చేయాల్సిందే. మోడీ నాయకత్వంలో 11 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్నామన్నారు. టెర్రరిస్ట్ దాడులు లేకుండా, బాంబుల తుపాకుల మోతలు లేకుండా దేశం ముందుకు పోతున్న తరుణంలో ఇలాంటిబి దుర్మార్గమైన చర్యకు తప్పకుండా మూల్యం చెల్లించక తప్పదు. ఈ పిరికిపందల చర్యను సంపూర్ణంగా ఖండిస్తున్నాము.అన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు పాశం భాస్కర్, చంద మహేందర్, రత్నపురం బలరాం , మా దశరథ, యువమోర్చా నాయకులు కొలిచేరిమా మల్లికార్జున్, బూరుగు మణికంఠ గౌడ్ ,మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, బొజ్జ శివ ప్రసాద్ , ముత్యాల సాయి కుమార్ , బోడ స్వామి, నరాల రమేష్, రావుల సంతోష్, బిజెపి నాయకులు రాళ్ల బండి కృష్ణ చారి, మహమ్మద్, శ్రీనివాస్, రమేష్, లక్ష్మీనారాయణ, సతీష్, కోటేష్ , రాజు ,ఆంజనేయులు, చంద్రశేఖర్, నర్సింగ్, నాగరాజు, ఉషా కిరణ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ మహమ్మారిపై పోరాడుదాం

**: ప్రముఖ ప్రకృతి కవి జయరాజు**





ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:మానవాళి మనుగడకు క్యాన్సర్ మహమ్మారి పెద్ద అడ్డంకిగా మారిందని, దానిపై పోరాటం చేసేందుకు అన్ని వర్గాల వారు ముందుకు రావాలని, ప్రముఖ ప్రకృతి కవి జయరాజు పిలుపునిచ్చారు. ప్రకృతి ద్వారా ఎంతో ఉపయోగం ఉందని, ప్రతీ ఒక్కరూ ప్రకృతిని కాపాడుకోవాలని ప్రకృతి ప్రేమికుడు, కవి, గేయ రచయిత, వాగ్గేయకారుడు జి. జయరాజు అన్నారు. బుధవారం ఇల్లెందులోని ఐతా ఫంక్షన్ హాల్లో సిద్ధార్థ ఆరోగ్య ఆశ్రమమం, ఆధ్వర్యంలో, ప్రకృతి వైద్యులు లింగాల వెంకన్న అధ్యక్షతన జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవాళిని పంచభూతాలు శాసిస్తున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. కనీసం మన వంతుగా మనం ప్లాస్టిక్ ని నిషేధించగలిగితే క్యాన్సర్ దానంతట అదే దూరం అవుతుందని తెలిపారు.ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ..ఒకనాడు ఇంటి పెరటిలో అనేక రకాలైన మొక్కలు ఉండేవని, వాటిని మందులుగా వాడేవారని తెలిపారు. చిన్న పిల్లలకు అనారోగ్యం చేస్తే పసర్లు, బెరడు తీసి మందుగా మలిచి ఇచ్చే వారన్నారు. ఈ రోజు చిట్కా మందులు మాయం అయ్యాయని, ప్రతీ చిన్న రోగానికి హాస్పిటల్కు పరుగెత్తటం పరిపాటిగా మారిందన్నారు. ఈనాటికి చిట్కా మందులతో ఎన్నో రోగాలు మాయం చేసే చాన్స్ ఉందన్నారు. ఇల్లెందు లాంటి మారుమూల పట్టణంలో సిద్ధార్థ యోగా ఆశ్రమం వారు ప్రత్యేకంగా మహాసభ ఏర్పాటు చేసి అవగాహన కల్పించేందుకు ముందుకు రావటం అభినందనీయం అన్నారు. ప్రజలను చైతన్యం చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఇల్లందు డిఎస్పి చంద్రబాను మాట్లాడుతూ.. ఓకే సార్ మొదటిగా మనం మారాలని మనలో మార్పు సాధ్యమైతేనే సమాజాన్ని మార్చగలమని తెలిపారు ఆహార వ్యవహారాలను సామాజిక అంశాల్లోనూ మార్పు ప్రధానమన్నారు.ఈ మహాసభలలో పాల్గొన్న వారిలో ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, ప్రముఖ ఆకుపంచర్ వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ తంబరేణి, ప్రముఖ అనువంశిక ఆయుర్వేద వైద్యులు సింహాచల లక్ష్మణస్వామి, నవ భూమి దినపత్రిక స్టేట్ బ్యూరో తుమ్మలపల్లి ప్రసాద్, మాజీ ఎంపీపీ చంద్ర అరుణ, ఐ సి డి ఎస్ సిడిపిఓ జే అరుణ , స్థానిక వైద్యులు డాక్టర్ రావుస్ రవికుమార్ , ప్రకృతి వైద్యులు టి వెంకన్న, పిసివి స్వామి, జి. సుగుణ రావు, ప్రముఖ యోగ మాస్టర్ వరలక్ష్మి, బొమ్మెరా ముత్యం, స్థానిక మొక్కల ప్రేమికుడు దాట్ల వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఔషధ మొక్కల ప్రదర్శనను పలువురు తిలకించారు , మహమ్మద్ ముస్తఫా లు మాట్లాడగా, మన్ కి బాత్ మొక్కల రాజశేఖర్ ఏర్పాటు చేసిన మొక్కలను వేదిక మీద ఆసీనులైన అతిధులకు మొక్కల ప్రేమికురాలు, చిన్నారి నైనిత రాజ్వా అందజేయగా, పలువురు ఆ చిన్నారిని అభినందించారు.

## ప్రజా సౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

*** మున్సిపల్, పోలీస్ అధికారులతో డిఎస్పి సమీక్ష సమావేశం**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రజా సౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ అన్నారు.కొత్తగూడెం ఎస్డిపిఓ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రెహమాన్ మాట్లాడుతూ.. పట్టణంలో ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుట్ పాత్ ఆక్రమణలపై హెచ్చరికలు జారీ చేసి, ఆక్రమణదారులకు జరిమానాలు విధించాలని అన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీలు, హోర్డింగులకు అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా రోడ్ల పక్కన, డివైడర్ల మధ్యలో, భవన సముదాయాలపై ఫ్లెక్సీలు, భారీ హోర్డింగులు ఏర్పాటు చేస్తే వెంటనే అవి తొలగించడంతో పాటు, వాటిని ఏర్పాటు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలా ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు, అవి ఈదురు గాలుల వల్ల లేదా వర్ష ప్రభావాల వల్ల తెగి విద్యుత్ తీగలపై పడితే ప్రజా సౌకర్యాలకు ఆటంకం ఏర్పడే పరిస్థితులు ఉంటాయని అన్నారు. కావున ముందస్తుగానే ప్రజలకు ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, మునిసిపాలి సిబ్బంది, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ టి. రమేష్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కె. శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



బొమ్మలరామారం, ప్రజాస్ఫూర్తి : బొమ్మల రామారాం మండల కేంద్రం లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ ఆధ్వర్యం లో మంగళవారం కాశ్మీర్ లో తీవ్ర వాదులు కాల్పులు జరిపిన సంఘటనకి నిరసిస్తూ బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు మరియు కాల్పులో చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వతుల ర్యాలి నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా జీవిస్తున్న భారతదేశ ప్రజలపై కాశ్మీర్లో మరోసారి ఉగ్రవాదులు అమాయకులైనటువంటి హిందువులనే టార్గెట్ చేస్తూ పేరు అడిగిమరీ పాయింట్ బ్లాక్ రేంజ్లో కాల్చి చంపడం ఇది తీవ్రమైన రాక్షస చర్య అని ఈ సంఘటనకు కారకులు వారు ఎవరైనా సరే తీవ్ర మైన చర్యలకు గురికాక తప్పదని ' ఇప్పటివరకు ఏదో ఒక రకంగా అభివృద్ధి జరుగుతుంటే మార్పు చెందుతారులే అని ఉండగా తీవ్రవాదానికి మతం లేదు అని మాట్లాడే సెక్యులర్ హిందువులు దేనితో పోలుస్తారు చెప్పాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి,ముక్కెర్ల గణేష్,రాజు,భాను, గణేష్ ,డాక్టర్ పాండు ,సాయి కుమార్ ,నర్సింహా రెడ్డి,భాస్కర్,ఎల్లాగౌడ్,బాలరాజు, ప్రవీణ్ రెడ్డి,నరేష్ నాయక్, గాంధీ నాయక్,శేఖర్ ,కోటిరెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సి ఐ ఐ తెలంగాణ శాఖ చైర్మన్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి కి శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సి ఐ ఐ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధ వారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలు గా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీ రలకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు.సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రదాడి కి నిరసనగా పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : కాశ్మీర్లో ఉగ్రదాడి కి నిరసనగా బుధవారం పట్టణ కేంద్రంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్లోని పాల్గంలోని బైసరిన్ వ్యాలీ లో హిందూ టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మందిని హత్య చేశారు కేవలం మతం ఆధారంగా ఉగ్రవాదులు అమాయక హిందువులను హత్య చేయడం సిగ్గుచేటు ఇదొక పిరికిపందల చర్యగా అభివర్ణించారు ఎదురుగా ఎదుర్కొనే దమ్ములేక కాశ్మీర్లో అంతర్గత దాడులకు పాల్పడుతూ హిందువుల మృతికి కారణమైన వారిని ఉక్కు పాదంతో తొచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ సెల్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి , జెల్లా భానుచందర్ ,పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు బెలిదే అశోక్ ,చిత్తర్ల కృష్ణ ,ఎరుకల చైతన్య ,పలుగుల సురేష్, శివరాత్రి శ్రీశైలం ,ఆకుల దేవేందర్ ,సుధ గాని శివ ,బొమ్మ నరేష్ ,చిట్యాల ప్రవీణ్ ,భాను ,కర్రే శ్యామ్ ,బేజుగం అభిషేక్ ,బొమ్మ సత్యనారాయణ ,పల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆరోగ్య మహాసభలో సభికులకు మొక్కలు అందించిన నైనిక రజువా



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఇల్లందులో బుధవారం ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఇల్లందు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి ఆరోగ్య మహాసభల్లో పాల్గొన్న సభికులకు కొత్తగూడెం పట్టణం రామవరంనకు చెందిన హరితదీక్షాపరురాలు నైనిక రజువా మొక్కలను పంపిణీ చేశారు. ప్రకృతి ప్రేమికుడు, గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్ సారధ్యంలో ఆయన ఇచ్చిన మొక్కలను నైనిక సభలో పాల్గొన్నవారికి ఇచ్చిన వారివద్ద నుంచి ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సైతం నైనికను అభినందించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకోవాలని కోరారు. నైనిక రజువాను ఆదర్శంగా తీసుకుని చిన్నారులు ఇప్పటి నుంచే మొక్కలు నాటడాన్ని అలవాటుగా చేసుకోవాలని సభికులు ఆకాంక్షించారు.

## రాజపేటలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద చర్యకు నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఉగ్రవాద దిష్టిబొమ్మ బుధవారం దహనం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ దేశంలో జరిగిన ఉగ్రదాడి ఒక మతోన్మాద ఉగ్రవాద పిరికిపంద చర్యగా భావిస్తూ కేవలం పురుషులనే టార్గెట్ గా చేసుకొని హిందువా, ముస్లిమా అని చూసి చంపడం జరిగిందన్నారు. ఇది పక్కా మతోన్మాదచర్య అన్నారు. బెంగాల్లో, కాశ్మీర్ జరిగిన హిందువుల పై దాడి, దేశంలో మొత్తం హిందువుల పైనే దాడి జరిగినట్లేనన్నారు. ఇప్పటికైనా సెక్యులర్ ముసుగులో ఉన్న నాయకులు చెప్పే మాటలు వినకుండా దేశం కోసం ప్రతిరోజు ఒక గంట సేపైనా ఆలోచన చేయాలని లేకుంటే పిల్లల బ్రతుకులు భవిష్యత్తులో అంధకారం కావడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గు శేఖర్ రెడ్డి, మార్క శివ, మెండు భగవాన్ రెడ్డి, కోయ ఉపేందర్, సాయి కృష్ణ, సంగెం మధు, వేణు,ఐరేణి శ్రీధర్, చిగుళ్ల బీరయ్య, భీమగాని శివ,గుర్రం పాండు, సిల్వేరు ఆంజనేయులు, గణేష్ నాయక్, పోచంగళ్ల బాబురావు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఉగ్రవాదుల దిష్టి భవాని దగ్ధం చేస్తూ నినాదాలు చేశారు.

## బడి ఈడు పిల్లలను.. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**- దేవలమ్మ నాగారంలో బడిబాట కార్యక్రమం**

**- మండల విద్యాధికారి గురువారావు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రధాన వీదుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనే ఉద్దేశంతోనే తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రాముఖ్యతను వివరించామన్నారు. విద్యను మించిన ధనము ఏదీ లేదన్నారు. విద్యతోనే నిరుపేదల కుటుంబంలో సైతం మార్పు సాధ్యమవుతుందన్నారు. దేవలమ్మ నాగారం గ్రామంలో సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు శివజ్యోతి, గీతారాణి, ఉస్మాన్, అంజయ్య, శ్రీలత, నిర్మలరాణి, రేవతి, శారద, కవిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## హైడ్రా కొత్త లోగో చూశారా!

హైదరాబాద్: నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(H) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.



### తెలంగాణ ప్రజల గుండె ధైర్యం భారాస

## రజతోత్సవ సభాస్థలి పరిశీలనలో కేటీఆర్

హైదరాబాద్: భారాస రజతోత్సవ సభ ప్రజల్ని రెచ్చగొట్టడానికో, ప్రభుత్వ వ్యతిరేకతను పెంచడానికి కాదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్నందున జరుపుకొనే వేడుక మాత్రమేనని తెలిపారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పర్యటించిన ఆయన.. భారాస రజతోత్సవ సభాస్థలి వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఉద్యమ పార్టీగా ప్రతిపక్షంగా, ప్రభుత్వంలో ఎక్కడ ఉన్నా తెలంగాణ కీర్తిని హిమాలయాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. "14 ఏళ్ల పాటు నిర్విరామంగా పోరాటం చేసి అన్ని వర్గాలను సమీకరించి రాష్ట్ర సాధన ఉద్యమం చేసిన పార్టీ భారాస. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం బీఆర్ఎస్. గులాబీ జెండా అన్ని వర్గాలకు అండగా ఉంటుందనే పద్ధతిలో ప్రజలు గులాబీ జెండా వైపు చూస్తున్నారు. ఏ సమస్య వచ్చినా తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారు. 1250 ఎకరాల్లో సభా స్థలం ఉండగా.. వెయ్యి ఎకరాలు పార్కింగ్ కోసం కేటాయించాం. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేస్తున్నాం. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య తాగునీటి వసతి కల్పిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటుపై నమ్మకం లేనందున జెనరేటర్లు ఏర్పాటు చేశాం. భారాస చరిత్రలో ఇది భారీ బహిరంగ సభ కాబోతుంది'' అన్నారు.

## మజ్లిస్ వర్సెస్ బీజేపీ... ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

* **77.56 శాతం నమోదైన ఓటింగ్**
* **ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**
* **ఈ నెల 25న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి**



హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో 77.56 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. బీఆర్ఎస్ మినహా బీజేపీ, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ప్రజాప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ నెల 25న ఓట్ల లెక్కింపు జరగనుండగా, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. బీజేపీ గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్, మజ్లిస్ పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉన్నారు. 81 మంది కార్పొరేటర్లకు గాను 66 మంది, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులలో 21 మంది ఓటు వేశారు. మజ్లిస్ పార్టీ తరఫున మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ తరఫున గౌతమ్ రావు పోటీ చేస్తున్నారు.

### ఆమె ఏం యాక్షన్ చేస్తుందబ్బా!

## స్మితా సబర్వాల్‌పై కాంగ్రెస్ నేత ఘాటు వ్యాఖ్యలు

* **స్మితా సబర్వాల్‌పై మండిపడిన గజ్జెల కాంతం**
* **బాధ్యత కలిగిన అధికారిణి అయి ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతావా అని ఆగ్రహం**
* **కేసీఆర్ హయాంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీత**
* **పదేళ్లు కేసీఆర్ పక్కనే పదవిలో ఉన్నారని గుర్తు చేసిన గజ్జెల కాంతం**
* **స్మితా సబర్వాల్ హెలికాప్టర్‌లో తిరిగారంటూ నిప్పులు**



ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌పై కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూ, జీతం తీసుకుంటూ, బాధ్యతాయుతమైన అధికారిణిగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతారని ఆయన ప్రశ్నించారు. "ఆమె ఏం యాక్షన్ చేస్తుందబ్బా... ఆమె ఐఏఎస్ అధికారిణి!" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి ఒక పోస్టు పెట్టడంతో పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె ఎలా పోస్ట్ పెట్టారని ప్రశ్నిస్తూ గజ్జెల కాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు కేసీఆర్ పక్కనే (కీలక పదవిలో) ఉండి, ఆ సమయంలో ఏ విషయంలోనూ నాటి ప్రభుత్వ నిర్ణయాలను ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 13 ఏళ్లలో 13 లక్షల చెట్లను నరికివేసిందని, అడవులను ధ్వంసం చేసిందని ఆరోపించారు. అప్పుడు జింకలు, ఇతర వన్యప్రాణులు ఇతర అడవులకు తరలిపోయాయని, ఆ సమయంలో ఆమె ఏం చేశారని ఆయన నిలదీశారు. గత ప్రభుత్వంలో కీలక పదవిలో ఉండి కూడా ఆమె ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. అప్పుడు 'ఎక్స్'లో ఎందుకు పోస్టు చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, కేటీఆర్‌లు హెలికాప్టర్‌లో తిరిగితే, స్మితా సబర్వాల్ కూడా మరో హెలికాప్టర్‌లో తిరిగారని ఆయన వ్యాఖ్యానించారు.

## కశ్మీర్‌కు బుకింగ్స్ క్యాన్సిల్ చేసుకుంటున్న పర్యాటకులు

* **ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇప్పుడిప్పుడే పుంజుకుంటోన్న కశ్మీర్ పర్యాటక రంగం**
* **జూన్ వరకు 90 శాతం బుకింగ్స్ కాగా దాడి తర్వాత 80 శాతం రద్దైనట్లు ఒక టూర్ ఆపరేటర్ వెల్లడి**
* **అమర్‌నాథ్ యాత్ర నాటికి పరిస్థితులు మెరుగుపడవచ్చని ఆశాభావం**



జమ్ముకాశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి ప్రభావం కశ్మీర్ పర్యాటక రంగంపై పడుతోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న కశ్మీర్ పర్యాటక రంగాన్ని ఇది తీవ్రంగా దెబ్బతీసింది. ఈ దాడి పర్యాటకులలో భయాందోళనలను రేకెత్తించడంతో పాటు, దేశవ్యాప్తంగా ప్రతికూల సంకేతాలను పంపింది. దాడి జరిగిన వెంటనే పర్యాటకులు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవడం ప్రారంభించారు. "మాకు జూన్ వరకు 90 శాతం బుకింగ్‌లు ఖరారయ్యాయి. కానీ దాడి తర్వాత దాదాపు 80 శాతం బుకింగ్‌లు రద్దయ్యాయి" అని శ్రీనగర్‌కు చెందిన ఒక టూర్ ఆపరేటర్ ఇష్ఫాక్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుకింగ్‌ల రద్దు కంటే, ఈ దాడి పర్యాటక రంగంపై చూపే దీర్ఘకాలిక ప్రభావం పైనే ఎక్కువ ఆందోళన నెలకొందని ఆయన అన్నారు. దాడి తర్వాత, కశ్మీర్‌కు వచ్చిన పర్యాటకులు తమ భద్రత గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## పహల్గాం ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే రాజాసింగ్

* **ఉగ్ర చర్యను తీవ్రంగా ఖండించిన రాజాసింగ్**
* **మృతులకు నివాళి, క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్ష**
* **ఉగ్రవాదులను మోదీ, అమిత్ షా వదలరని వ్యాఖ్య**
* **ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్‌లో శాంతి నెలకొందని వెల్లడి**



జమ్ముకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిపై హైదరాబాద్‌లోని గోషామహల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ స్పందించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. ఉగ్రదాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అమాయకులపై జరిగిన ఈ దాడి హేయమైన చర్య అని రాజాసింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోరని ఆయన అన్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత పరిస్థితులు ప్రశాంతంగా మారాయని రాజాసింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కానీ, ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్‌లో అలజడి సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని పట్టుకునే వరకు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా విశ్రమించరని రాజాసింగ్ పునరుద్ఘాటించారు.



# సౌందర్య పరిరక్షణకు పంచదార..!

**ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.. మరి అది ఎలాగో చూద్దాం రండి..**

### లేలేత అధరాలకు..

సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.





### ఎసెన్షియల్ ఆయిల్‌తో..

చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.

### వృద్ధాప్య ఛాయలు రానీయకుండా..

చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం.. వంటి లక్షణాల ద్వారానే వయసు పైబడుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించకుండా చేస్తుంది. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్యరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

### మేని ఛాయ కోసం..

చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

# పుడమికి వస్త్రాల మాల!

**పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు తల్లులకు క్షణం తీరదు. కానీ పెద్దయ్యి వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటోంటే... చేసేదేమీ లేక ఖాళీగా ఉన్నామనుకుంటారు. నాగలక్ష్మిదీ అదే పరిస్థితి. అప్పుడామెకు వాళ్లమ్మ ఇచ్చిన సలహా పర్యావరణానికి మేలు చేస్తూనే వందల మందికి ఉపాధినిస్తోంది.**

నాగలక్ష్మిది కర్ణాటకలోని పావగడ. పెళ్లి చేసుకుని శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం అహమ్మద్‌నగర్‌కు వచ్చారు. మొదట్లో పిల్లలతో బిజీగా ఉండేవారు. వాళ్లు పాఠశాలకు వెళుతుండటంతో ఖాళీ సమయం దొరికింది. ఏదైనా ఉద్యోగం చేద్దామంటే చదివింది పదోతరగతే. ఏం తోచడం లేదని వాళ్లమ్మకు చెబితే 'మనకు తెలిసిన విద్య... దండల తయారీ చేపట్ట'మని సలహానిచ్చారు. దీంతో వస్త్రాలతో దేవుడి పటాలు, అలంకరణకు వాడే మాలల తయారీ ప్రారంభించారు. తయారీకి అవసరమైన వస్త్రాన్ని సిరిసిల్ల నుంచి తెప్పించడం, తయారు చేసిన దండలను విక్రయించడం భర్త చూసుకునేవారు. మొదట్లో చిన్న స్థాయిలోనే చేపట్టినా, వేడుకలు, పెళ్లిళ్ల అలంకరణలకీ వినియోగిస్తుండటంతో డిమాండ్ పెరిగింది. 400 మంది మహిళలకు ఉపాధినీ కల్పిస్తున్నారు. బెంగళూరు, విజయవాడ, తిరుపతి, చెన్నైతోపాటు మహారాష్ట్రల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నారు. భారీస్థాయిలో ఉత్పత్తి కోసం మెషీన్లనీ కొనుగోలు చేశారు. మరో రూ.15 లక్షలు పెట్టుబడీ పెట్టారు. యంత్రాలతో కత్తిరించిన వస్త్ర ముక్కలను మహిళలకు అందజేస్తారు. 'మా దగ్గర ముస్లిం మహిళలు ఎక్కువ. వారు ఇంటివద్దనే పనిచేయడానికి ఆసక్తి చూపడంతో దండల అల్లికపై ప్రత్యేక శిక్షణనిస్తున్నా. వాళ్లు ఇంటిపని పూర్తిచేసుకుని వీటి తయారీ మొదలుపెడతారు. ఒక్కో మహిళ నెలకు రూ.6 వేల దాకా సంపాదించుకుంటున్నారు. మేం ప్లాస్టిక్, సింథటిక్ దారాలు వాడం. పర్యావరణ హితమైన వస్త్రాలనే వాడతాం. దీంతో మాలలు పాతబడ్డాక పడేసినా త్వరగా భూమిలో కలిసిపోతాయి. ఓవైపు పర్యావరణానికి సాయపడుతూ మరికొంతమందికి ఉపాధి చూపడం ఆనందంగా ఉంది' అంటున్నారు నాగలక్ష్మి.







# ఎడారి మొక్కలు ఎంతందమో!

**మొక్కలు పెంచడం ఓ కళ. అందులోనూ హౌస్ ప్లాంట్ కలెక్షన్‌లో కాక్టీ సేకరణ ఓ సరదా వ్యాపకం. ఒక్కొక్కటీ ఒక్కో రకం... పరిమాణం, ఆకృతి, విరిసే సమయం... వంటివన్నీ వేటికవే భిన్నంగా ఉంటాయి. వాటిల్లో కొన్ని ఇవి...**

బన్నీ ఇయర్స్: చూడ్డానికి ఈ మొక్క ఆకులు కుందేలు చెవుల్లా ఉంటాయి కాబట్టి ఈ పేరు వచ్చింది. వీటినే ఏంజెల్ వింగ్ కాక్టస్ అని కూడా పిలుస్తారు. ఫ్లాట్‌గా ఉండే పాడ్స్‌పై చుక్కలతో కొత్తగా కనిపిస్తాయివి. ఈ మొక్కలకు కనీసం ఐదారు గంటలైనా నేరుగా ఎండ తగిలేలా చూసుకుంటే చాలు... ఇంటిలోపల చక్కగా ఎదుగుతాయి. నీటి అవసరం తక్కువ. అరుదుగా పసుపు రంగు పూలు వస్తాయి.

ఈస్టర్ కాక్టస్: వసంత రుతువు ప్రారంభంలో వికసిస్తుంది. ఆకులు ఏడాదంతా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. దీనికి ప్రకాశవంతమైన వెలుతురు కావాలి. అలాగని నేరుగా ఎండ తగిలితే మాత్రం ఆకులు మాడిపోయినట్లు అవుతాయి. మట్టి బాగా పొడిబారినప్పుడు నీళ్లు పోస్తే చాలు.

 థ్యాంక్స్ గివింగ్ కాక్టస్: ఇది ఎక్కువ కాలం జీవించే ఎడారి మొక్క. దీనికి ముళ్లు ఉండవు. సున్నితమైన ఈ మొక్కకు నక్షత్రాకారంలో పూలు ఉంటాయి. దీనికి 12 గంటల చొప్పున ప్రకాశవంతమైన కాంతీ చీకటీ సమానంగా అవసరం. అప్పుడే ఆరోగ్యంగా అందంగా ఎదుగుతుంది.



# ఇంటెల్ షాకింగ్ నిర్ణయం..

## 20 శాతం మంది ఉద్యోగులపై వేటు..!




**టాకీస్:** ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, అమెరికాలో మాంద్యం భయాలు, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్ని స్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి. తాజాగా చిప్ తయారీ కంపెనీ ఇంటెల్‌సైతం ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైనట్లు తెలిసింది. గత మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. ఈ వారంలోనే లేఆఫ్స్‌పై ప్రకటన చేయనున్నట్లు తెలిసింది. సంస్థలోని అంతర్గత ఉద్యోగులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఎంతమంది ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుందన్నది తెలియరాలేదు. తాజా నివేదికతో సంస్థలోని ఉద్యోగుల్లో లేఆఫ్స్ గుబులు పట్టుకుంది. ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని భయంతో వణికిపోతున్నారు.

# బంగారం ధరలకు బ్రేక్..

## రూ.లక్ష దిగువకు పడిపోయిన పుత్తడి



**న్యూఢిల్లీ:** గత కొంత కాలంగా ఆకాశమే హద్దుగా పరుగులు పెట్టిన బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి తాకిన బంగారం ధర బుధవారం భారీగా దిగొచ్చింది.

10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,500కు పడిపోయింది. అదే 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90,300గా ఉంది. హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, ముంబై, కోల్‌కతా, చెన్నై నగరాల్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.98,350గా, 22 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.90,150గా ఉంది.

కాగా, మంగళవారం నాడు బంగారం ధరలు తొలిసారిగా లక్ష రూపాయల మైలురాయిని అధిగమించి రికార్డు నెలకొల్పిన విషయం తెలిసిందే. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై సహా అన్ని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన ఒక గ్రాము బంగారం ధర రూ.10,000 పైనే పలికింది. అత్యధికంగా దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం ధర రూ.1,02,160కు చేరింది. ఇవాళ కాస్త దిగొచ్చింది.

# వరుసగా ఏడో రోజు లాభాలు..

## 80 వేలు దాటిన సెన్సెక్స్

## చైనా దిగుమతులపై భవిష్యత్ చర్చల్లో సుంకాలు తగ్గిస్తామన్న ట్రంప్

## లాభాల్లో కొనసాగిన ఐటీ సూచీ

## 80,116కి పెరిగిన సెన్సెక్స్




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఏడో రోజు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ... మన మార్కెట్లు ఈరోజు రాణించడం విశేషం. భవిష్యత్తులో జరిగే చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలను తగ్గిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ముఖ్యంగా ఐటీ సూచీ బుధవారం బాగా లాభపడింది. బ్యాంకెక్స్ స్టాకులు పతనమయ్యాయి. సెన్సెక్స్ మరోసారి 80 వేల మార్క్‌ను దాటింది.

బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 520 పాయింట్లు లాభపడి 80,116కి ఎగబాకింది. నిఫ్టీ 161 పాయింట్లు పుంజుకుని 24,328 వద్ద స్థిరపడింది. అమెరికా డాలరుతో మన రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి ప్రస్తుతం రూ. 85.43గా ఉంది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:** హెచ్సీఎల్ టెక్నాలజీస్ (7.72), టెక్ మహీంద్రా (4.63), టాటా మోటార్స్ (4.59), ఇన్ఫోసిస్ (3.69), మహీంద్రా అండ్ మహీంద్రా (3.56).

**టాప్ లూజర్స్:** హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (1.98), కోటక్ బ్యాంక్ (1.80), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (1.11), యాక్సిస్ బ్యాంక్ (0.87), ఐటీసీ (0.68).

# అర్ధ శతకంతో మెరిసిన

# హిట్‌మ్యాన్..

## సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం



**హైదరాబాద్:** ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను పాండ్యా సేన 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కమిన్స్ బృందం తడబడిన చోట ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ(70) ఖతర్నాక్ బ్యాటింగ్ చేశాడు. 36 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సూర్యకుమార్ యాదవ్(40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జీషన్ బౌలింగ్‌లో మిస్టర్ 360 రెండు బౌండరీలతో ముంబైకి ఐదో విజయాన్ని కట్టబెట్టాడు. దాంతో.. ముంబై మూడో స్థానానికి ఎగబాకగా.. ఆరెంజ్ ఆర్మీ 9వ స్థానంలోనే ఉండిపోయింది.

సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడి చేసిన ముంబై ఇండియన్స్‌కు శుభారంభం దక్కలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(11)ను జయాద్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత విల్ జాక్స్(22) అండగా రోహిత్ శర్మ(70) ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేశాడు. ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబై 6 ఓవర్లలోనే 56 పరుగులు చేసింది. ముంబైని గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ జోడీని జీషన్ విడదీశాడు. ధాటిగా ఆడుతున్న జాక్స్‌ను పెవిలియన్ పంపాడు. దాంతో, 77 వద్ద రెండో వికెట్ పడింది.

అనంతరం సూర్యకుమార్ యాదవ్(40).. తన మార్క్ షాట్లతో అలరిస్తూ లక్ష్యాన్ని కరిగించాడు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచిన రోహిత్.. విజయానికి 14 పరుగుల దూరంలో ఔటయ్యాడు. తిలక్ వర్మ(2)తో కలిసి సూర్య లాంఛనం ముగించాడు. జీషన్ వేసిన 16వ ఓవర్లో రెండు ఫోర్లతో ముంబైని గెలిపించాడు. దాంతో, పాండ్యా సేన వరుసగా నాలుగో విజయంతో 10 పాయింట్లు సాధించింది.

**క్లాసెన్, అభినవ్ చెలరేగగా..**

పద్దెనిమిదో సీజన్‌లో అనిశ్చితికి కేరాఫ్‌గా మారిన సన్‌రైజర్స్ భారీ మూల్యం చెల్లించుకుంది. కీలకపోరులో ముంబై ఇండియన్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మొదట ముంబై పేసర్ల ధాటికి టాపార్డర్ విఫలంకావడంతో.. 35 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆరెంజ్ ఆర్మీని హెన్రిచ్ క్లాసెన్(71) ఆదుకున్నాడు.

ఒత్తిడిలోనూ ఖతర్నాక్ హాఫ్ సెంచరీ బాదిన అతడు ఇంప్యాక్ట్ ప్లేయర్ అభినవ్ మనోహర్(43)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ.. ముంబై బౌలర్లపై విరుచుకుపడుతూ ఐదో వికెట్‌కు 99 రన్స్ జోడించారు. దాంతో, వందలోపే కుప్పకూలేలా కనిపించిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో7 వికెట్ల నష్టానికి 143 పరుగులు స్కోర్ చేయగలిగింది.

# ఇది ఏ రకమైన యుద్ధం

## మతం పేరుతో అమాయకులను చంపడం దారుణం..!



**న్యూఢిల్లీ:** కశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిని యావత్ ప్రపంచం ఖండిస్తోంది. పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ముష్కరులను వదిలేయొద్దని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత క్రికెటర్లు పలువురు ఇప్పటికే ఎక్స్ వేదికగా పహల్గామ్ దాడిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. పేసర్ మహ్మద్ సిరాజ్ సైతం తన ఆవేదనను పంచుకున్నాడు. ఇది అసలు ఏరకమైన యుద్ధం. మనుషుల ప్రాణాలకు విలువన్నదే లేకుండా పోయింది అంటూ స్పీడ్‌స్టర్ తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు.

'పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన భయంకరమైన దాడి గురించి తెలిసి షాకయ్యాను. మతం పేరుతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం, వాళ్లను చంపడం అనేది హేయమైన చర్య. ఇలాంటి క్రూరమైన చర్యలను ఏ సిద్ధాంతమూ అంగీకరంచదు. ఇది ఏ రకమైన యుద్ధం. మనుషుల ప్రాణాలకు ఎలాంటి విలువ లేకుండా పోతోంది. పహల్గామ్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో నిండిన విషాదం.. వాళ్లు పడుతున్న బాధను నేను ఊహించలేకపోతున్నాను' అని సిరాజ్ తన ఆక్రోషాన్ని, ఆవేదనను వెల్లగక్కాడు.

పెహల్గామ్ ఉగ్రదాడిలో ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు టీమిండియా క్రికెటర్లు సంతాపం తెలియజేస్తున్నారు. మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్‌లు దాడిని ఖండిస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. పెహల్గామ్ దాడి గురించి వింటే గుండె తరుక్కుపోతోందని, బాధిత కుటుంబాల పట్ల సానుభూతి ప్రకటిస్తున్నామని, ఈ దేశంలో ఇలాంటి హింసకు చోటు లేదు అని శుభమన్ గిల్ తన పోస్టులో పేర్కొన్నాడు.

కశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తున్నానని, బాధిత కుటుంబాలు తేరుకోవాలని ఆశిస్తున్నట్లు రాహుల్ తెలిపాడు. స్పృహ లేని హింసకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, బాధిత కుటుంబ సభ్యుల తరపున ప్రార్థిస్తున్నట్లు అనిల్ కుంబ్లే తెలిపారు. ఉగ్రదాడిలో మరణించిన వాళ్లకు సంతాపంగా సన్‌రైజర్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్ సంధ్భంగా ఆటగాళ్లు భుజాలకు నల్లరిబ్బన్లతో బరిలోకి దిగనున్నారు.

# పాకిస్థాన్‌తో క్రికెట్ అసలే వద్దు

## బీసీసీఐకి లేఖ రాసిన క్రికెటర్

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఆర్సీబీ మాజీ క్రికెటర్ శ్రీవత్స్ గోస్వామి ఇండో-పాక్ క్రికెట్ అంశంపై స్పందించారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలను నిలిపివేయాలని అతను కోరాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐకి లేఖ రాశారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓ




లెటర్‌ను అతను పోస్టు చేశాడు. ఇక పాక్‌తో క్రికెట్ ఆడవద్దు అంటూ పేర్కొన్నాడు. పెహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులకు లష్కరే తోయిబాతో లింకున్న అనుబంధ సంస్థకు సంబంధం ఉన్న నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత క్రికెటర్లు ఆడకూడదని పేర్కొన్నాడు.

పాక్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, దీని వల్లే తాను పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడవద్దు అని కోరుతున్నట్లు చెప్పాడు. ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు ఇండియా ఆ దేశానికి వెళ్లలేదు. తటస్థ వేదికపై మ్యాచ్‌లను ఇండియా ఆడింది. క్రీడలను రాజకీయాలతో ముడిపెట్టవద్దు అని, వాటికి అతీతంగా చూడాలని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేశారని, పాక్‌లో ఆడేందుకు ప్రభుత్వం కానీ బీసీసీఐ కానీ వ్యతిరేకించినప్పుడు గగ్గోలు చేశారని క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి తెలిపారు. అమాయకులను చంపడం పాకిస్థాన్‌కు జాతీయ క్రీడగా మారిందని ఆరోపించారు.

2012-13 నుంచి పాకిస్థాన్‌తో ఇండియా ద్వైపాక్షిక క్రికెట్ నిర్వహించడంలేదు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్నా.. భారత జట్టు మాత్రం పాక్‌లో ఆడలేదు. అయితే కొన్ని రోజుల క్రితమే పెహల్గామ్ వెళ్లానని,ఆ సమయంలో కశ్మర్ లోయలో మళ్లీ శాంతి వికసించినట్లు ఆలోచనలు వచ్చాయన్నారు. కానీ అంతలోనే అక్కడ రక్తపాతం సృష్టించడం ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇలాంటి ఘటనలో మనుషుల్ని మార్చేస్తాయని, ఎన్నిసార్లు సైలెంట్‌గా ఉండాలన్న ఆలోచనలు వస్తాయన్నారు. మనవాళ్లు చస్తుంటే క్రీడలా.. ఇక ముందు ఇలాంటివి వద్దు అని శ్రీవాత్స్ గోస్వామి తెలిపారు.

# బంగ్లాకు షాకిచ్చిన జింబాబ్వే..

## మూడేళ్ల తర్వాత తొలి విజయం

**ఢాకా:** టెస్టు క్రికెట్‌లో మరో సంచలనం. ఆతిథ్య బంగ్లాదేశ్‌కు జింబాబ్వే జట్టు పెద్ద షాకిచ్చింది. మూడేళ్ల తర్వాత బంగ్లాపై సుదీర్ఘ ఫార్మాట్‌లో జయభేరి మోగించింది. తొలి టెస్టులో 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(57, 54) హాఫ్ సెంచరీలతో అదరగొట్టగా.. పేసర్ బ్లెస్సింగ్ ముజరబని 9 వికెట్లతో రాణించాడు. 147 పరుగుల ఛేదనలో బంగ్లా 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి.. రెండు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తన పేస్‌తో బంగ్లా నడ్డివిరిచిన ముజరబని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

స్వదేశంలో పెద్ద జట్లను సైతం మట్టికరిపించే బంగ్లాదేశ్‌కు చుక్కెదురైంది. జింబాబ్వే చేతిలో భారీ ఓటమి మూటగట్టుకుంది. ఎడమ చేతివాటం పేసర్ బ్లెస్సింగ్ ముజరబని విజృంభణతో రెండు




ఇన్నింగ్స్‌లోనూ బంగ్లా బ్యాటర్లు విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్(50), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(40)ల పోరాటంతో బంగ్లాదేశ్ 191కే ఆలౌటయ్యింది.

అనంతరం దీటుగా బదులిచ్చింది జింబాబ్వే. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(57), సియాన్ విలియమ్స్(59) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అయితే.. ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్(5-52) దెబ్బకొట్టడంతో 273 పరుగులకే పర్యాటక జట్టు ఆలౌటైంది.. 82 పరుగుల ఆధిక్యం సాధించిన జింబాబ్వే.. రెండో ఇన్నింగ్స్‌లోనూ బంగ్లాకు గట్టిగా పోరాడింది.

**ఆరు వికెట్లతో..**

తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాను వణికించిన ముజరబని మళ్లీ నిప్పులు చెరిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టి మ్యాచ్ కాపాడుకోవాలనుకున్న శాంటో బృందాన్ని వణికించాడు. డేంజరస్ మొమినుల్(47), శాంటో(60)లను ఔట్ చేసిన అతడు.. మిడిలార్డర్‌ను కూల్చి 6 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, బంగ్లా 255కే కుప్పకూలింది. ఛేదనలో జింబాబ్వే బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(54), బెన్ కరాన్ (44)లు తొలి వికెట్‌కు 95 రన్స్ జోడించి పటిష్ట స్థితిలో నిలిపారు. వీళ్లిద్దరి జోరుతో విజయానికి చేరువైన జింబాబ్వేను మిరాజ్(5-50) వరుసగా వికెట్లు తీసి కష్టాల్లోకి నెట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నావెస్లీ మధీవెరె(19 నాటౌట్), రిచర్డ్ గరవ(4 నాటౌట్)లు అసమాన పోరాటంతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. దాంతో, 3 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసింది జింబాబ్వే. సిరీస్ విజేతను నిర్ణయించే రెండో టెస్టు ఏప్రిల్ 28న మొదలుకానుంది.




అందమైన కాశ్మీరులోయ
అర్ధనాథాలు చేస్తుంది..
మంచి దుప్పటితో ముసుగేసుకున్న
పర్వత ప్రాంతం నెత్తుటితో
తడిసిపోయింది..
మతోన్మాద ఉగ్రదాడిలో
దివికేగిసిన అమరుల ఆత్మలు
ఆక్రోశిస్తున్నాయి..
మౌనంగా ప్రశ్నిస్తున్నాయి..
సమాజాన్ని అర్థిస్తున్నాయి..
నిండునూరేళ్ళ జీవితాలను
తుపాకులతో చిదిమేసిన
రక్కసి మూకల అంతం కోసం..
దీనంగా వేచిచూస్తున్నాయి..



# హరిహరవీరమల్లు కోసం పవన్ డేట్స్

### త్వరగా పూర్తి చేసే పనిలో యూనిట్

**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రజంట్ ఇటు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే.. ఒప్పుకున్న సినిమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసే ప్రయత్నంలో ఉన్నాడు. ఇందులో భాగంగా అత్యంత ఆలస్యం అవుతున్న సినిమా అంటే 'హరిహర వీరమల్లు'. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. ప్రకటించిన కొన్ని నెలలకే షూట్ కూడా మొదలుపెట్టారు. కానీ రెండు భాగాలుగా అనుకున్న ఈ చిత్రంలో పార్ట్-1 కూడా పూర్తి కాలేదు. పలుమార్లు షూటింగ్‌కు బ్రేక్ పడుతూనే.. మధ్యలో దర్శకుడు కూడా మారారు. దీంతో ఇప్పుడంతలో ఈ సినిమా రిలీజ్ కాదని పవన్ అభిమానుల్లో నిరాశ మొదలైంది. కానీ తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతుంది.. సమాచారం ప్రకారం 'హరిహర వీరమల్లు' కోసం పవన్ కాల్ షీట్స్ కేటాయించాడట. మేలో ఇంకొన్ని రోజుల్లోనే పవన్ షూట్‌కు హాజరు కానున్నాడట. ఆయనో పది రోజులు వరుసగా చిత్రీకరణకు వస్తే బ్యాలెన్స్ షూట్ అంతా అయిపోతుంది. మాట అయితే ఇచ్చాడు కానీ పవన్ వచ్చే వరకు ఏదీ గ్యారెంటీ- లేదు కాబట్టి కొత్త రిలీజ్ డేట్ ప్రకటించడం లాంటిదేమీ చేయట్లేదు చిత్ర బృందం. ఇక ఈ సినిమాలో అందాల భామ నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోండగా బాబీ డియోల్, నోరా ఫతేహి ఇతర ముఖ్య పాత్రపోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఏఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సుహాస్

**టాకీస్:** టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి అనతి కాలంలోనే బాగానే గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో తొలిసారిగా 'కలర్ ఫోటో' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మొదటి చిత్రంతోనే నటన పరంగా తెలుగు ప్రేక్షకులను కట్టిపడేశాడు. అలా వరుస అవకాశాలు అందుకుంటూ, సుహాస్ నటించిన చాలా సినిమాలు కూడా మంచి సక్సెస్ గా నిలిచాయి. దీంతో దర్శక నిర్మాతలు కూడా సుహాస్ తో సినిమాలు



చేయడానికి మొగ్గు చూపుతున్నారు. తాజాగా హీరో సుహాస్‌కి సంబంధించిన ఒక వార్త వైరల్ గా మారింది. అదేమిటంటే కోలీవుడ్ నటుడు సూరి హీరోగా 'మండాడి' మూవీలో నటిస్తున్నాడు. ఇంతకు ముందు పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ఎల్‌రెడ్ కుమార్ తన ఆర్ఎస్ ఇన్ఫోటెయిన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుండగా, ఆయన శిష్యుడు, మణి మారన్ పుగళేంది కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నటి మహిమా నంబియార్ కథనాయికగా నటిస్తోంది.

# హిట్-3 ప్రమోషన్‌లో నాని బిజీ



టాకీస్: టాలీవుడ్ హీరో నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం ఒక వైపు నిర్మాతగా సినిమాలు తెరకెక్కిస్తూనే మరొకవైపు హీరోగా వరుసగా సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం 'హిట్ 3'. గతంలో విడుదల అయిన రెండు సినిమాలకు కొనసాగింపుగా దీనిని తెరకెక్కించారు. హిట్ ఫ్రాంచైజీలో తొలి రెండు చిత్రాలు ఇన్వెస్టిగేషన్ తరహాలో తీస్తే, ఇప్పుడు రాబోతున్న 'హిట్ 3' మాత్రం యాక్షన్, రక్తపాతం అనేలా తీశారు. ఇప్పటికే పిల్లలు సినిమా చూసేందుకు రావొద్దని నాని క్లారిటీ కూడా ఇచ్చేశారు. అయితే మే 1న పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా, గత కొద్ది రోజులుగా సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బిజీ బిజీగా ఉన్నారు నాని. వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటు మూవీకి సంబంధించిన విషయాలు పంచుకుంటున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాతో ముచ్చటించిన నాని దర్శకుడు శైలేష్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'శైలేష్ ఫస్ట్ షెడ్యూల్‌లో చాలా మొహమాట పడేవాడు. అన్నింటికీ నన్ను మెంటార్‌లా చూసి అన్నీ నన్ను అడిగేవాడు. నన్నేం అడగకు అని ఒక్కసారి గట్టిగా క్లాస్ పీకాను. నీకు మంచి సినిమా సెన్స్ ఉందని చెప్పాను. అప్పటి నుంచి రెచ్చిపోయాడు' అని నాని చెప్పుకొచ్చాడు. ఇకపోతే హిట్ 3 లో నాని హీరోగా నటించడంతో పాటు- నిర్మాతగా కూడా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇక ఈ మూవీతో కూడా నాని సక్సెస్ సాధిస్తానే నమ్మకంగా ఉన్నారు. ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే నాని నమ్మకం నిజమయ్యేలా కనిపిస్తుంది.

### వరుస సినిమాలతో దూసుకుపోతున్న
# కొత్త పిల్ల రితికా నాయక్

టాకీస్: రితికా నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది.కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది ఈ వయ్యారి భామ. మిరాయ్ చిత్రంలో మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపిస్తున్నాడు. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. గోపీచంద్ హీరోగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్నసినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది రితిక నాయక్. ఇలా వరుస ప్రాజెక్ట్స్ తో ఈ చిన్నది దూసుకుపోతుంది.రితికా నాయక్ తన అందం, నటనా నైపుణ్యంతో తెలుగు సినీ అభిమానులను ఆకట్టుకుంటూ ఆకట్టుకుంటుంది.

**అరడజను సినిమాలతో బిజీ**




## 'కల్కి 2' విడుదలపై స్పందించిన నాగ్ అశ్విన్



**టాకీస్:** ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ. వైజయంతీ మూవీస్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. కాగా ఈ సినిమాకు సీక్వెల్ రాబోతుందని మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే కల్కి విడుదల తేదీకి సంబంధించి తాజాగా అప్‌డేట్ ఇచ్చారు.

### సినిమాకు హిట్టు టాక్..
## కలెక్షన్స్ మాత్రం దారుణం




**టాకీస్:** బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కేసరి చాప్టర్ 2'. అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మించాడు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు హిట్టు టాక్ వచ్చిన కూడా కలెక్షన్స్ మాత్రం దారుణంగా ఉన్నాయి. ఈ చిత్రం 5 రోజుల్లో రూ.39.16 కోట్ల నెట్ కలెక్షన్స్ మాత్రమే సాధించింది. ఈ విషయాన్ని సదరు నిర్మాణ సంస్థనే అధికారికంగా ప్రకటించింది. మూవీకి పాజిటివ్ టాక్ వచ్చి 5 రోజుల్లో రూ.100 కోట్లు సాధించాల్సింది పోయి.. కేవలం రూ.40 కోట్లు కూడా దాటకపోవడంతో రూ.100 కోట్ల మార్క్ అందుకోవడానికి ఇంకెన్ని రోజులు పడుతుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



## ఓటీటీలోకి వచ్చిన మరో సూపర్‌హిట్ హారర్ థ్రిల్లర్ 'మసూద'

**టాకీస్:** టాలీవుడ్ యువ నటులు సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటించిన సూపర్ హిట్ చిత్రం మసూద. హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రాన్ని స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మించగా.. సాయి కిరణ్ దర్శకత్వం వహించాడు. నవంబర్ 18 2022న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రస్తుతం తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తెలుగులో మాత్రమే ఈ సినిమా అందుబాటులో ఉండడంతో వేరే భాష ప్రేక్షకులకు రీచ్ కాలేకపోయింది. అయితే ఈ మూవీ వచ్చిన దాదాపు 3 ఏండ్ల తర్వాత మరో ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిత్రం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియలో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు ఇతర భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.

### తెలుగు ప్రేక్షకులకి ఇతర భాష సినిమాలే
## నచ్చుతాయి: హరీశ్ శంకర్

**టాకీస్:** టాలీవుడ్ దర్శకుడు హరీశ్ శంకర్ తెలుగు ప్రేక్షకులపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో మనోళ్లు (తెలుగు ప్రేక్షకులు) మన సినిమాలు చూడరు కానీ బయట సినిమాలు బానే చూస్తారు. కాబట్టి ఈ సినిమాని కూడా చూడాలంటూ డ్రాగన్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశాడు హరీశ్.

ఖలీద్ రెహమాన్ స్వీయ దర్శకత్వంలో జాబిన్ జార్జ్, సమీర్ కారత్, సుభీష్ కన్నంచెరిలతో కలిసి ఈ స్పోర్ట్స్ డ్రామాకు నిర్మించారు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. ఈ సందర్భంగా మూవీ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దర్శకుడు హరీశ్ శంకర్ సినిమా హిట్టు అవ్వాలని చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు.

ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ.. నేను డ్రాగన్ సినిమా అప్పుడు చెప్పాను.



ఇప్పుడు మళ్లీ చెబుతున్నా. మనోళ్లు (తెలుగు ప్రేక్షకులు) మన సినిమాలు తప్ప అన్ని సినిమాలు చూస్తారు. అయితే ఈ వ్యాఖ్యలను కొందరూ తప్పుబడుతూ.. మీ సినిమాలు బాగుంటే చూసేవాళ్లు లేవు కాబట్టే ఇతర భాష సినిమాలు చూస్తున్నారంటూ నన్ను ట్రోల్ చేశారు. ఆ విషయం నేను పట్టించుకోలేదు. ముందు చెప్పినట్లుగానే ఈ సినిమాను కూడా ఆదరించడంటూ హరీశ్ చెప్పుకోచ్చాడు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.